క్లుప్తంగా

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నేరడిగొండ: బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, నేరడిగొండ ఎస్సై సాయన్నలు అన్నారు. మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన మహిళ ఇటీవల ఇంద్రవెల్లి మండలం ధన్నోర(బి) గ్రామ సమీపంలో ఇటీవల సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందగా.. గురువారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, నిత్యావసర సరుకులు అందజేశారు.

విజయవంతం చేయండి

జైనథ్: ఇచ్చోడ మండల కేంద్రంలో ఈనెల 17న నిర్వహించే బహుజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు మ్యన సురేశ్, రావుల పొచ్చన్న, సృజన్, శివ, అశోక్, భూమన్న, దౌలత్, ప్రవీణ్, శుభం, దత్తు పాల్గొన్నారు.

'ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

ఇచ్చోడ: మండల కేంద్రంలోని భీమన్న గుట్ట వద్ద ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో 2007 సంవత్సరంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, మిగిలిన స్థలాన్ని నూతన లబ్ధిదారులకు ఇవ్వాలని ఎంపీపీ ప్రీతంరెడ్డి కోరారు. మండల కేంద్రానికి చెందిన 548 మంది లబ్ధిదారులను గతంలో రెవెన్యూశాఖ ఎంపిక చేసిందని గుర్తు చేశారు. సమావేశంలో ఎంపీటీసీలు నిమ్మల శివకుమార్‌రెడ్డి, జాహెద్, జాలైజాకులు ఉన్నారు.

పోడు పట్టాల పంపిణీ

బోథ్: మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆదివాసీలకు పోడు పట్టాలు గురువారం అందజేశారు. దేవుల నాయక్‌తండా, చింతల్ బోరి, పార్డి(కె), పార్డీ (బి), వజ్జర్, కేశవ్‌గూడ గ్రామాల్లో పోడు పట్టాల పంపిణీ చేపట్టారు. కేశవ్‌గూడ గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం రూ.5 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు ప్రశాంత్, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ: పోడు భూముల పట్టాల పంపిణీతో గిరి గ్రామాల్లో సందడి నెలకొందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రాజురాలో గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో రైతులకు ఎలాంటి గుర్తింపు లేకపోయేదని, ప్రస్తుతం పట్టాలు అందజేసి రైతులను రాజుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత్ రావ్, ఉప సర్పంచ్ విజయ, జీపీ సెక్రెటరీ నవీన్, సవైరామ్, కాశిరామ్, ఉత్తం, మంగ్యా, స్వరాజి, నారాయణ్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు.. లక్కిషా బంజారా

నార్నూర్: లాక్కిషా బంజారా నేటి తరానికి ఆదర్శప్రాయుడని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మండల కేంద్రంలో లక్కిషా బంజారా 443వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బంజారా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్యాక్స్ చైర్మన్ సురేశ్‌ఆడే, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, పరమేశ్వర్, మహేందర్, కాంతారావ్, జాదవ్‌రెడ్డి నాయక్, చవాన్ యశ్వంత్ రావు, నారాయన్, సికిందర్ రాథోడ్, తుకారం పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బేల: మండల కేంద్రంలోని శ్రీరామ మందిరంలోని కమ్యూనిటీ హాల్‌లో బేల టౌన్ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోరే విశాల్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల్‌వార్ కార్తీక్, గౌరవ అధ్యక్షుడిగా జి. రవి, ముఖ్య సలహాదారు రాపెల్లి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా పోత్రాజ్ నవీన్, మద్దుల రాజు, కోశాధికారి పొల్కట్ సంజయ్, కార్యదర్శిగా బర్కాడే రాము, సంయుక్త కార్యదర్శిగా బిర్జువార్ వినోద్, సహాయ కార్యదర్శిగా గౌరి దేవిదాస్‌ను ఎన్నుకున్నారు.

న్యాయవాదుల పాత్ర కీలకం

ఆదిలాబాద్: తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ పథకాల గురించి న్యాయవాదులకు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నగేశ్, ప్రతాప్‌రెడ్డి, చంద్రకాంత్, ముకుంద్, శరత్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్‌టౌన్: జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ ఏడీ రామారావు అన్నారు. గురువారం జునోసిస్ డే సందర్భంగా పశువులకు, పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. పెంపుడు జంతువైన కుక్కల నుంచి అధిక వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ అధికారులు గోపీకృష్ణ, గజానంద్, సతీశ్, శ్రీకాంత్, దూద్‌రాం పాల్గొన్నారు.

గిరి గ్రామాల్లో అకాడి



నార్నూర్: ఝరి గ్రామంలో పూజలు చేస్తున్న గిరిజనులు



ఉట్నూర్‌రూరల్: మత్తడిగూడలో..

నార్నూర్: గాదిగూడ మండలంలోని ఝరి గ్రామంలో గురువారం అకాడి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామపటేల్ మెస్రం సోము జంగుబాయి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొడప జాకులు మాట్లాడుతూ.. ఆషాఢలో గ్రామ దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మెస్రం గంగుబాయి సోము, గ్రామపటేల్ మెస్రం సోము, దేవారి జ్యోతిరం, జంగు ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: గిరిజన గ్రామాల్లో అకాడి పూజలు ప్రారంభమయ్యాయి. గురువారం మండలంలోని మత్తడిగూడ ప్రజలు అడవి ప్రాంతంలోని 'అకాడి రాజుల్ పేన్'కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడవిని నమ్ముకొని జీవిస్తున్న తమను అడవి జంతువుల భారి నుంచి కాపాడాలని వేడుకున్నారు. అలాగే పశువుల మెడలోని గజ్జెల దండ వేశారు. విత్తనాలు, వ్యవసాయ పనిముట్లకు పూజలు చేశారు. అక్కడే వంటకాలు చేసి, సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో గ్రామపటేల్ సిడాం రాంషావ్, దేవారి లింబారావు, సోయం భోజ్జు, సిడా జంగుదేవు, లచ్చు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

- ఎమ్మెల్యే జోగు రామన్న



పోడు పట్టాలు అందజేస్తునన ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న మండిపడ్డారు. గురువారం పట్టణంలోని సుభాష్‌నగర్‌లో రూ.30 లక్షలతో సీసీరోడ్లు, డ్రయినేజీలు, రూ.10లక్షలతో సవారి బంగ్లాషెడ్డు నిర్మాణం, రూ.10 లక్షలతో హనుమాన్ ఆలయ నిర్మాణానికి సంబంధించి అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్, కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

బేల: ఆదివాసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణేశ్ గార్డెన్‌లో 723 మందికి పోడు భూముల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీడీవో మహేందర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఆదిలాబాద్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించగా.. ఎమ్మెల్యే రామన్న హాజరై కేక్‌కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. బాబా సన్నిధిలో నిత్యం ఉండడం వలన ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఈశ్వరీయ బ్రహ్మకుమారీ కేంద్రం నిర్వాహకురాలు రేవతి బహెన్, అజయ్, గంగారెడ్డి, దుర్గం శేఖర్, ప్రహ్లాద్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సి.రాంచంద్రారెడ్డి అన్నారు. ఇటీవల పార్టీలో చేరిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ వాగ్మరే గురువారం మర్యాద పూర్వకంగా కలవగా మాజీ మంత్రి నివాసంలో సన్మానించారు. ఈసందర్భంగా సీఆర్ఆర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. భరత్ వాగ్మరే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దళితద్రోహి అని, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, సెడ్మకి ఆనంద్‌రావ్, కాంబ్లే శివాజీ, తదితరులు పాల్గొన్నారు.



భరత్ వాగ్మారేను సన్మానిస్తున్న నాయకులు

గడపగడపకూ కాంగ్రెస్

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో గడపగడపకూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామన్‌పల్లి శేఖర్, మహమూద్, రమేశ్, దినేష్, రాజు, రాకేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఇంద్రవెల్లి: మండలంలోని మర్కగూడ గ్రామంలో ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో సుమారు 80 మంది గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రోజురోజుకూ కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమోరే నాగోరావ్, బావ్‌రాజ్, గజానంద్, మిలింద్, బ్రహ్మానంద్, సుధాకర్, భరత్, గోవింద్ పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి

ఆదిలాబాద్‌రూరల్: బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నక్క రామదాస్, కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, జువాక నరసింహులు, రవికుమార్, కత్తి గంగాధర్, మోతే సుధాకర్, చొప్పదండి భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ సంఘం ఆధ్వర్యంలో..

బాబు జగ్జీవన్ రామ్ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ ఆఫీస్ సమీపంలో గల బాబు జగ్జీవన్ రామ్ చౌక్‌లో వర్ధంతిని నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మల్యాల స్వామి, రత్నజాడే ప్రజ్ఞాకుమార్, వసంత్ పవర్, మల్యాల ప్రవీణ్, సురేందర్, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

ఆదుకోండి సారూ..

- పని చేస్తుండగా కింద పడడంతో తలకు గాయాలు
- రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కాశీనాథ్
- దాతల ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

తాంసి: పనిచేస్తే గానీ పూట గడవని పరిస్థితి ఆ నిరుపేద కుటుంబానిది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి పెద్దదిక్కు వడదెబ్బకు గురై కిందపడడంతో తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. మెరుగైన వైద్యం అందించే స్థోమత లేక దాతల సాయం కోసం ఎదురుచూస్తోంది ఆ కుటుంబం. భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామానికి చెందిన కుంబేకర్ కాశీనాథ్ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పదిహేను రోజుల క్రితం పని చేస్తుండగా వడదెబ్బకు గురై కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన దెబ్బ తగిలింది.



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కాశీనాథ్

దీంతో కాశీనాథ్ మాట్లాడకపోవడంతో పాటు కాళ్లు, చేతులు పనిచేయడం లేదు. రిమ్స్‌లోఏ వైద్య కొనసాగుతున్న ఎలాంటి పురోగతి లేదు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లేదా నాగ్‌పూర్ తీసుకెళ్లాలని వైద్య సిబ్బంది సూచించారు. దాదాపుగా రూ.2లక్షల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఒకసారిగా అంత డబ్బు ఎలా తెచ్చేదని కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నారు. దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు స్పందించి తన భర్త కాశీనాథ్‌ను ఆదుకోవాలని భార్య నాగుబాయి వేడుకుంటుంది.

- ఫోన్‌పే నంబర్: 91216 07458

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

గుడిహత్నూర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఏఐసీసీ సభ్యుడు నరేశ్‌జాదవ్ అన్నారు. గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం మండలంలోని కమలాపూర్, వైజాపూర్, గోపాల్‌పూర్ గ్రామాల్లో పర్యటించి, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్‌ను వివరించారు. ప్రతీ పేదవాడికి ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి రాయితీ పథకాలతో రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఆయన వెంట నాయకులు జాదవ్ వసంత్‌రావ్, మల్యాల కరుణాకర్, మల్లేష్ యాదవ్, నాగ్‌నాథ్ అప్పా, ఆసిఫ్‌ఖాన్, కృష్ణవేణి, కుమ్రబీర్ షా, శంకర్, ఆరిఫ్‌ఖాన్, ఉయిక అనసూయ, లలిత, రజనీకాంత్ పటేల్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలో వన్‌టౌన్ పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. వన్‌టౌన్ ఎస్సై హరిబాబు మాట్లాడుతూ.. వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'క్షమాపణ చెప్పాలి'

బోథ్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ తుల శ్రీనివాస్‌లు అంబేద్కర్, శివాజీ మహరాజ్, కుమురం భీంలకు క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల డిమాండ్ చేశారు. గ్రామంలోని అంబేద్కర్, శివాజీ, కుమురం భీం విగ్రహాల ఎదుట సభ ఏర్పాటు చేశారు కాని నివాళులర్పించేదని మండిపడ్డారు. మండల అధ్యక్షుడు కంది ప్రవీణ, అమత్ రావు, మునేశ్వర్ సోమన్న, మద్దెల మహేశ్, జానీ, సంతోశ్, రమాకాంత్, ఎర్రోళ్ల రమేశ్, కుర్మే గంగయ్య, ప్రభాకర్, డొంగరి మల్లేశ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయసాధనకు కృషి

ఆదిలాబాద్‌టౌన్: వైఎస్సార్ ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ టీపీ తెలంగాణ పట్టణ అధ్యక్షుడు షేక్ అస్లమ్ అన్నారు. గురువారం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. 38వ వార్డు అధ్యక్షుడిగా మీర్జా ఆబిద్, 39వ వార్డు అధ్యక్షుడిగా మీర్జా బాసిత్‌లను నియమించడం జరిగిందన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు, షేక్ ఆసిఫ్, షేక్ మోఖిమ్, ఎండీ ముజ్జు పాల్గొన్నారు.

పోడు పట్టాలు పంపిణీ చేయాలి

ఎదులాపురం: అర్హులందరికీ పోడు పట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకుడు జగన్ సింగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పోడు రైతులకు పోడు పట్టాలను అందించి న్యాయం చేయాలని కోరారు. రైతులు అప్పులు చేసి భూములను అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. తక్షణమే హక్కు పత్రాలు రానివారికి, పేరు తొలగించిన వారికి పంపిణీ చేయాలన్నారు.

శ్రీనివాసరెడ్డిని కలిసిన నిరంజన్ కేస్వే

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డిని మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కేస్వే గురువారం జిల్లా కేంద్రంలో కలిశారు. ఆదిలాబాద్ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి కాంగ్రెస్‌ను దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని నిరంజన్ కేస్వే అన్నారు. ఆదిలాబాద్, నిర్మల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు.

నాయీబ్రాహ్మణ కులవృత్తిని కాపాడాలి

ఉట్నూర్‌రూరల్: రజకుల కులవృత్తిని కాపాడుతూ.. జీవో విడుదల చేసినట్లుగానే నాయీబ్రాహ్మణుల కుల వృత్తిని కాపాడేందుకు ప్రత్యేక జీవో విడుదల చేయాలని నాయీబ్రాహ్మణ సేవ సంఘం ఉట్నూర్ డివిజన్ అధ్యక్షుడు గర్షకుర్తి వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తరతరాల నుంచి కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న తమకు ఇతర కులస్తులు తమ వృత్తిని చేయడం ద్వారా తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేషారు. పేద కుంటుంబాలను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో వేయిగండ్ల వెంకటేశ్, రాఠొండ ప్రవీన్, సచిన్, గణేశ్, వెంకట రమణ పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా నాయీబ్రాహ్మణులు తమ దుకాణాలను గురువారం మూసివేశారు. తమకుల వృత్తిలోకి ఇతరుల ప్రవేశించి తమ ఉపాధిని దెబ్బ తీస్తున్నారని సంఘం మండల అధ్యక్షుడు అవునూరి నవీన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతామన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

ఆదిలాబాద్‌టౌన్: వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిబంధనలు అతిక్రమించి వెళ్తున్న పలువురి వాహనాలను సీజ్ చేశారు. తప్పనిసరిగా ముందు, వెనుక నంబర్‌ప్లేట్ ఉండేలా చూసుకోవాలన్నారు. రాంగ్ రూట్‌లో వెళ్లవద్దని, దీంతో ప్రమాదాలు సంభవిస్తాయని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆయన వెంట టూటౌన్ సీఐ అశోక్, ట్రాఫిక్ ఎస్సై రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

బజార్‌హత్నూర్: ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని బోస్రా గ్రామంలో సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఫోన్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కష్టపడి తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ ముజాహిద్, ఎంపీటీసీ సోన్‌టాకే గజానంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాపురావు

గుడిహత్నూర్: గిరిజనాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. స్థానిక రైతు వేదికలో గురువారం నిర్వహించిన పోడుపట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడిహత్నూర్, సిరికొండ, ఇచ్చోడ మండలాలకు చెందిన 1,246 మంది రైతులకు పోడుపట్టాలు పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యా, వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీత, ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో సునీత, మొట్టే కిరణ్, కరాడ్ బ్రహ్మనంద్, జమీర్, జలేందర్ పాల్గొన్నారు.

గిరిజనుల కల సాకారం

తాంసి: గిరిజనుల పోడు పట్టాల కల సాకారం అయిందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరై పట్టాలు పంపిణీ చేశారు. తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాలకు చెందిన 495 మంది గిరిజన రైతులకు పట్టాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్డీవో రమేశ్ రాథోడ్, జెడ్పీటీసీలు తాటిపెల్లి రాజు, గోక గణేశ్‌రెడ్డి, ఎంపీడీవోలు భూమయ్య, రమాకాంత్, శ్రీనివాస్, తహసీల్దార్లు శ్రీదేవి, వనజా రెడ్డి, హరిదాస్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీవో భిక్షపతిగౌడ్

నార్నూర్: నర్సరీ మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్‌పీవో భిక్షపతి గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలలోని ప్రతీ మొక్కను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో స్వప్నశీల, ఏపీవో సురేందర్ పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

నార్నూర్: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జీసీడీవో ఛాయా అన్నారు. గురువారం మండలంలోని జాండా ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలలో కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థుల సమస్యలు, క్రమశిక్షణ, హాజరుశాతం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాథోడ్ హరిచంద్, ఆడే కైలాస్, పుష్పలత, గంగారాం, చంపావతి, మెస్రం మల్కు, రాజు రాజ్యలక్ష్మి, రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు మండల సర్వసభ్య సమావేశం

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ అజాడే జయశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చౌహాన్ రాధ తెలిపారు. మండలంలోని అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

1న ఇచ్చోడలో..

ఇచ్చోడ: ఎంపీపీ ప్రీతంరెడ్డి అధ్యక్షతన ఈనెల 10న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి అధికారులు, తమ నివేదికలతో హాజరు కావాలని కోరారు.

పీవోను కలిసిన మహిళా కమిషన్ సభ్యురాలు

ఉట్నూర్‌రూరల్: ఇటీవల ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్‌పాయ్‌ను గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషి చేయాలని కోరారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

ఇచ్చోడ: యువత మహనీయుల అడుగుజాడల్లో నడాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి అన్నారు. గురువారం బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు సుభాష్, వెంకటేశ్, లక్ష్మణ్, అశోక్, జావిద్ పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

ఇచ్చోడ: సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి సాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

నేరడిగొండ: చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని వడూర్ గ్రామానికి చెందిన సయ్యద్ అస్మత్ అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు గంగాధర్, రాకేశ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

ఆదిలాబాద్‌టౌన్: రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని స్మైల్ సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ అన్నారు. సొసైటీ ప్రతినిధి మెస్రం వెంకటేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రిమ్స్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. భూరె సురేశ్, భాస్కర్, వరుణ్, సాయి, రామకృష్ణ, తుకారాం, విశాల్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మామిడిగూడ గ్రామస్తులు

బోథ్: మండలంలోని పార్డీ(కె) గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడ గ్రామస్తులు గురువారం నిర్మల్‌లో దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిశారు. తమ గ్రామంలో హనుమన్ ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని కోరారు. గ్రామపటేల్ మెస్రం కాశీరాం, దేవారి ఆత్రం నాగోరావు, మెస్రం లాలురాం, సెడ్మకి గణపతి, జగ్నక్ ధర్మ, ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న పాల్గొన్నారు.

బీజేపీ పోలింగ్‌బూత్ కమిటీ సమ్మేళనం

ఉట్నూర్‌రూరల్: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల విస్తరక్ గణపురం కార్తీక్‌తేజ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలింగ్‌బూత్ కమిటీ సమ్మేళనం నిర్వహించారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు రితేశ్ రాథోడ్, కన్వీనర్ రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్, ఉస్కమొల్ల దేవిదాస్, కాల్వ రవి, శేషరావు పాల్గొన్నారు.

వంట కార్మికులకు బిల్లులు చెల్లించాలి

నార్నూర్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. గురువారం మండలంలోని తాడేహత్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో రాపల్లి ఆశన్నకు వినతిపత్రం అందజేశారు. ఎండీఎం రాష్ట్ర సభ్యులు జాడే నాందేవ్, ఎండీఎం మండల అధ్యక్షుడు జాడే తాయిబాయి, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సునీత బాయి, శివబాయి, సులోచన బాయి పాల్గొన్నారు.